

మా కలం.. మీ వజ్రాయుధం..

APTEL 2022 / 16169

# టుడే పల్లె సాక్షి

తెలుగు దిన పత్రిక

pallesakshi2022@gmail.com

youtub : pallesakshi news

PUBLISHED FROM : AMARAVATHI, VIJAYAWADA, HYD, KURNOOL, NANDYALA, KADAPA, ANANTAPUR, CHITOOR, ALL DISTRICTS IN ANDHRA PRADESH & TELANGANA

| కర్నూలు : ఎడిటర్ : వి.లింగమూర్తి | సంపుటి : 5 సంచిక : 86 | పేజీలు : 8 | వెల రూ.4/- | email : pallesakshi2022@gmail.com | ఆదివారం 23-08-2026 |
|---|---|---|---|---|---|




## సెప్టెంబరులో విశాఖ, అనకాపల్లికి...

# గోదావరి నీళ్లు..!!

**మన ఊరు-మన బాధ్యత సంకల్పం అందరూ తీసుకోవాలి**

**స్వచ్ఛత కోసం ముందుకొస్తున్న ప్రతి ఒక్కరినీ అభినందించారు**

**ఆరోగ్యకర జీవనానికి స్వచ్ఛత మరింత అవసరం**

**2047 నాటికి మోదీ నాయకత్వంలో అగ్రదేశంగా వికసిత్ భారత్**

**2047కు తలసరి ఆదాయం రూ.50లక్షల వరకు పెరిగే అవకాశం**

- "విశాఖకు మించి అనకాపల్లికి పెట్టుబడులు వస్తున్నాయి
- స్టీల్ సిటీ నిర్మాణం కాబోతోంది... డేటా సెంటర్లు వస్తున్నాయి..
- భవిష్యత్తులో నాలెడ్జ్ ఎకానమీకి కేంద్రంగా అనకాపల్లి మారబోతోంది
- మంచి పనులు చేస్తుంటే అడ్డుకోవడానికి కొంతమంది ప్రయత్నిస్తున్నారు
- గూగుల్ డేటా సెంటర్.. సుందరమైన విశాఖకు వస్తోంది..
- తాగడానికి నీళ్లు లేవంటూ.. తప్పుడు ప్రచారం ప్రారంభించారు
- డేటా సెంటర్ వస్తే లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి
- అనకాపల్లి జిల్లాలోని ప్రతి చెరువు, రిజర్వాయర్ నింపే బాధ్యత మాది
- ప్రతి గ్రామం జీరో వేస్ట్ పంచాయతీగా తయారు కావాలి..
- ఇంటిపై సోలార్ ప్యానెల్ పెట్టుకుంటే ఒక్క రూపాయి ఖర్చు ఉండదు
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

..2వ పేజీలో

అనకాపల్లి జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన కొనసాగుతోంది. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. రాబోయే రోజుల్లో దేశంలోనే అనకాపల్లి జిల్లా నం.1 అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.




**కె.కోటపాడు:** అభివృద్ధి అంటే పరిశ్రమలు, పెట్టుబడులు, కంపెనీలే కాదు.. స్వచ్ఛమైన ప్రాంతాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లా కె.కోటపాడు మండలం ఎ.కోడూరులో పర్యటించిన సీఎం.. ప్రజావేదికలో మాట్లాడారు. సెప్టెంబరు తొలివారంలోనే అనకాపల్లి, విశాఖకు గోదావరి జలాలు తీసుకొస్తామని ప్రకటించారు. మన ఊరు-మన బాధ్యత సంకల్పం అందరూ తీసుకోవాలని సూచించిన సీఎం.. స్వచ్ఛత కోసం ముందుకొస్తున్న ప్రతి ఒక్కరినీ అభినందించారు. ఆరోగ్యకర జీవనానికి స్వచ్ఛత మరింత అవసరమన్నారు. 2047 నాటికి మోదీ నాయకత్వంలో అగ్రదేశంగా వికసిత్ భారత్ వెలుగొందుతుందన్నారు. 2047కు తలసరి ఆదాయం రూ.50లక్షల వరకు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. "విశాఖకు మించి అనకాపల్లికి పెట్టుబడులు వస్తున్నాయి. స్టీల్ సిటీ నిర్మాణం కాబోతోంది. డేటా సెంటర్లు వస్తున్నాయి. భవిష్యత్తులో నాలెడ్జ్ ఎకానమీకి కేంద్రంగా అనకాపల్లి



## లండన్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో

# లివర్‌పూల్ ప్రతినిధుల భేటీ

**తెలంగాణ అభివృద్ధిపై చర్చలు**

**తెలంగాణతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి**

**లివర్‌పూల్ ప్రతినిధులు ఆసక్తి చూపిస్తున్నారు**

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లండన్‌లో పర్యటిస్తున్నారు. లండన్‌లో పలువురు ప్రతినిధులతో సీఎం భేటీ అవుతున్నారు. ఈ మేరకు తెలంగాణ అభివృద్ధిపై చర్చిస్తున్నారు. ఈరోజు (శనివారం) లండన్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో లివర్‌పూల్ సిటీ డెవలప్‌మెంట్, ఫుట్‌బాల్ క్లబ్ ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై సీఎంతో లివర్‌పూల్ ప్రతినిధులు చర్చించారు. తెలంగాణతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి లివర్‌పూల్ ప్రతినిధులు ఆసక్తి చూపిస్తున్నారు. లైఫ్ సైన్సెస్, టెక్నాలజీ, క్రీడలు, క్రియేటివ్ ఎకానమీపై భాగస్వామ్యం చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌కు లివర్‌పూల్ ప్రతినిధుల బృందం అక్టోబర్‌లో రానుంది. హైదరాబాద్ పర్యటనలో లివర్‌పూల్ భాగస్వామ్యంపై అధికారిక ఒప్పందానికి సన్నాహాలు చేస్తున్నారు.



## చంద్రంపాలెం పాఠశాల పేరు చెబితే..

# వర్షం గుర్తొస్తుంది..!!

**విద్యార్థులతో వాలీబాల్, బాస్కెట్ బాల్ ఆడి సందడి చేశారు**

**చంద్రంపాలెం పాఠశాలకు రావడం ఇది మూడో సారి**

**వచ్చిన ప్రతి సారీ భారీ వర్షం కురుస్తోంది : మంత్రి లోకేశ్**

2

ఏపీ, తెలంగాణలో భారీ వర్షాలు కురవనున్నాయి. ఈ మేరకు వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాబోయే మూడ్రోజుల్లో వానలు కురవనున్నాయి. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించడంతో పాటు బలమైన గాలులు వీచే అవకాశముంది.

## ఏపీ, తెలంగాణకు భారీ

# వర్షసూచన..!!

**రాబోయే మూడ్రోజులు జాగ్రత్త.. వాతావరణశాఖ హెచ్చరిక..**

**ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాబోయే మూడ్రోజుల్లో వానలు**

**ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు...**



మధ్య మయన్మార్, దాని పరిసర ప్రాంతాలపై ఉన్న ఉపరితల ఆవర్తనం ఇప్పుడు పశ్చిమ బెంగాల్-బంగ్లాదేశ్ తీరాలకు దూరంగా ఉత్తర

## అబ్బో పులిలు...

# సంచారమంట...!!

**బుడద గొట్టు కొండలలో చిరుతపులిలు సంచారం**

**భయాందోళనలో.. గ్రామస్తులు,పొలాల రైతులు**

**పెద్దకడుబూరు,ఆగష్టు 22 (పల్లెసాక్షి ) :** పెద్దకడబూరు లో స్థానిక బుడుదగొట్టు





కొండల్లో రెండు చిరుతపులిలు సంచరిస్తున్నాయని చుట్టుపక్కల ఉన్న పొలాల రైతులు ప్రత్యేక నిగపెట్టి భయాందోళనకు గురయ్యారు.చిరుతపులిలు సంచారం చేయటం చూసి పొలాలకు అలాగే అటు వైపు వెళ్లాలంటే దీంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. చిరుతపులిలు ఎక్కడ ఎవరి పొలంలో పడి వస్తుందోనని గ్రామ రైతులు బెంబేలెత్తుతున్నారు.తమ గ్రామ కొండల్లో ఉన్న చిరుతపులులను బంధించి తమ పశువులు, గొర్రెలను కాపాడాలని ఫారెస్ట్ అధికారులకు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.గతంలో కూడా రెండు, పర్యాయాలు పొలాల్లో చిరుతలు సంచరిస్తున్నట్లు రైతులకు కనపడ్డాయని స్థానిక ప్రజలు తెలియజేశారు. ఈ చిరుత పులుల వల్ల తమకు కంటిమీద కునుకు లేకుండా పోయిందని గ్రామస్తులు వాపోయారు.ఇప్పటికైనా జిల్లా ఫారెస్ట్ అధికారులు స్పందించి చిరుతపులుల జాడను గుర్తించి బంధించాలని అధికారులను గ్రామస్తులు కోరారు.

## ఎస్సీ నిరుద్యోగులకు...

# ఏపీ సర్కార్ గుడ్ న్యూస్..!!

**ఇజ్రాయెల్‌లో లక్షల్లో జీతం వచ్చే ఉద్యోగాలు**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీ నిరుద్యోగ యువతకు ఉజ్వల భవిష్యత్తును అందించే దిశగా ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కేవలం రాష్ట్రంలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం.

**ఉపాధి అవకాశాలను కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం**

- ఎస్సీ నిరుద్యోగ యువతకు ఉజ్వల భవిష్యత్తును అందించే దిశగా వినూత్న కార్యక్రమం
- కేవలం డిగ్రీలు, పట్టాలు ఉంటేనే ఉద్యోగాలు లభించే అవకాశం చాలా తక్కువ
- ఇతర నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు
- ఈ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ప్లేస్‌మెంట్ అవకాశాలను కూడా కల్పిస్తారు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీ నిరుద్యోగ యువతకు అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తోంది. ఇజ్రాయిల్‌లో హోమ్ బేస్డ్ కేర్ గివర్ ఉద్యోగాలకు శిక్షణతో పాటు నెలకు రూ. 2 లక్షల జీతంతో ఉపాధి కల్పించనుంది. జీడీఏ, ఏఎన్ఎం, జీఎన్ఎం, బీఎస్సీ నర్సింగ్ అర్హత కలిగిన 25-45 సంవత్సరాల వయసున్న యువత దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రభుత్వం ఉచితంగా శిక్షణ, వసతి అందిస్తుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీ నిరుద్యోగ యువతకు ఉజ్వల భవిష్యత్తును అందించే దిశగా ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కేవలం రాష్ట్రంలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి అవకాశాలను కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. ఇజ్రాయిల్‌లో హోమ్ బేస్డ్ కేర్ గివర్ ఉద్యోగాలను కల్పించడం ద్వారా ఎస్సీ యువత నెలకు లక్షల రూపాయల వేతనాన్ని పొందే అవకాశాన్ని ప్రభుత్వం అందిస్తోంది. ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం, ప్రస్తుతం కేవలం డిగ్రీలు, పట్టాలు ఉంటేనే ఉద్యోగాలు లభించే అవకాశం చాలా తక్కువ. నైపుణ్యాలు కలిగిన వారికే మంచి ఉద్యోగాలు లభిస్తున్న నేపథ్యంలో, ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించింది. ఇప్పటికే ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానించారు.

**అర్హతలు, దరఖాస్తు ప్రక్రియ:** ఈ కార్యక్రమానికి జీడీఏ, ఏఎన్ఎం, జీఎన్ఎం, బీఎస్సీ నర్సింగ్ పూర్తి




చేసిన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నిరుద్యోగ యువతీ యువకులు అర్హులు. దరఖాస్తుదారుల వయసు 25 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3,500 మందిని ఇజ్రాయిల్‌లో హోమ్ కేర్ గివర్స్ ఉద్యోగాల కోసం రిక్రూట్ చేయడానికి ఎస్సీ కార్పొరేషన్ సిద్ధంగా ఉంది. ఆసక్తి గల అభ్యర్థులు www.apsccorporation.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన

..2వ పేజీలో

# సెప్టెంబరులో విశాఖ, అనకాపల్లికి గోదావరి నీళ్లు..!!

**(మొదటిపేజి తరువాయి)** మారబోతోంది. మంచి పనులు చేస్తుంటే అడ్డుకోవడానికి కొంతమంది ప్రయత్నిస్తున్నారు. గూగుల్ డేటా సెంటర్.. సుందరమైన విశాఖకు వస్తోంది. మన అభివృద్ధిని చూసి వేరే రాష్ట్రాలు ఆశ్చర్యపోతే.. ఇక్కడు ఒడే కొద్దిమంది మాత్రం దుష్ప్రచారం చేస్తున్నారు. ఇంత వరకూ డేటా సెంటర్ ప్రారంభం కాలేదు.. అప్పుడే నీళ్లు ఇంకిపోయాయంటారు. తాగడానికి నీళ్లు లేవంటూ.. తప్పుడు ప్రచారం ప్రారంభించారు. డేటా సెంటర్ వస్తే లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. ఆదాయం కూడా ఆకాశమే హద్దుగా ఉండబోతుంది. అనకాపల్లి జిల్లాలోని ప్రతి చెరువు, రిజర్వాయర్ నింపే బాధ్యత మాది. ప్రతి గ్రామం జీరో వేస్ట్ పంచాయతీగా తయారు కావాలి. గత ఐదేళ్ల వైకాపా పాలనలో చెత్తమయం చేశారు. గుట్టలుగా పేరుకుపోయిన చెత్తను తొలగించే పనులు ఊపందుకున్నాయి. ప్రతి గ్రామానికి స్వచ్ఛరథాలను పంపుతున్నాం. ఇంటిపై సోలార్ ప్యానెల్ పెట్టుకుంటే ఒక్క రూపాయి ఖర్చు ఉండదు" అని సీఎం అన్నారు. రాష్ట్రమంత్రులు నారాయణ, కొల్లు రవీంద్ర, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## 2035లో తేజస్ ఎంకే-2 ఉపయోగపడకపోవచ్చు..!!

**(మొదటిపేజి తరువాయి)** సంఖ్య 500కు చేరవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే భారత్‌కు తేజస్ ఎంకే-2 పూర్తిగా అనవసరం అని ఆయన చెప్పలేదు. ఐదు, ఆరో తరం




విమానాలను దేశంలోని ప్రతి ప్రాంతంలో పెద్ద సంఖ్యలో మోహరించడం సాధ్యం కాదని, అందువల్ల కొన్ని ప్రాంతాల్లో నాలుగో తరం విమానాలను కొంతవరకు ఉపయోగించవచ్చని ఆయన అన్నారు. కాగా, భారత్ స్వదేశీ యుద్ధవిమానాల అభివృద్ధిని కొనసాగించాల్సిందేనని కపూర్ స్పష్టం చేశారు. అయితే అదే సమయంలో అంతర్జాతీయ సహకారంతో తరువాతి తరం యుద్ధవిమాన కార్యక్రమాల్లో కూడా చేరాలని సూచించారు. ఫ్రాన్స్, జర్మనీ, స్పెయిన్ కలిసి అభివృద్ధి చేస్తున్న ఎఫ్‌సీఏఎస్ (ఫీజూూ) లేదా బ్రిటన్, ఇటలీ, జపాన్ కలిసి చేపడుతున్న జీసీఏపీ వంటి కార్యక్రమాల్లో భారత్ భాగస్వామి కావాలని ఆయన సూచించారు. అలాగే తేజస్ ఎంకే-1ఏ విమానాల సరఫరాలో హెచ్‌ఏఎల్ చేస్తున్న ఆలస్యంపై కూడా మాజీ ఉపాధ్యక్షుడు అసంతృప్తి వ్యక్తం చేశారు.

## చంద్రంపాలెం పాఠశాల పేరు చెబితే.. వర్షం గుర్తొస్తుంది..!!

**విద్యార్థులతో వాలీబాల్, బాస్కెట్ బాల్ ఆడి సందడి చేశారు**

**చంద్రంపాలెం పాఠశాలకు రావడం ఇది మూడో సారి**

**వచ్చిన ప్రతి సారీ భారీ వర్షం కురుస్తోంది : మంత్రి లోకేశ్**

**విశాఖపట్నం:** భీమిలి నియోజకవర్గం పరిధిలోని చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం ఐటీ, విద్యా శాఖల మంత్రి లోకేశ్ సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రికి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనస్వాగతం పలికారు. పాఠశాలలో సుమారు రూ.6.48 కోట్లకు పైగా నిధులతో చేపట్టిన పునర్నిర్మాణ పనులను భీమిలి, గాజువాక ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవిరావు, జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్‌తో కలసి మంత్రి లోకేశ్ ప్రారంభించారు. స్కూల్‌లో తాగునీటి ఆర్వో ప్లాంట్, క్రికెట్, వాలీబాల్ కోర్టు, బాస్కెట్ బాల్, వాకింగ్ ట్రాక్‌ల ప్రాంగణాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో వాలీబాల్, బాస్కెట్ బాల్ ఆడి సందడి చేశారు. కాసేపు విద్యార్థులతో ముచ్చటించారు. "చంద్రంపాలెం పాఠశాలకు రావడం ఇది మూడో సారి. వచ్చిన ప్రతి సారీ భారీ వర్షం కురుస్తోంది. ఈ పాఠశాల పేరు చెబితే వర్షం గుర్తొస్తుంది. మంగళగిరి నియోజకవర్గంలో ఉన్న పాఠశాలకు కూడా నేను మూడుసార్లు వెళ్లలేదు" అని సరదాగా వ్యాఖ్యానించారు.

## 31న వెలిగొండ ప్రాజెక్టు జాతికి అంకితం

**: మంత్రి నిమ్మల రామానాయుడు**

**అమరావతి:** ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించి జాతికి అంకితం చేస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు



చేతుల మీదుగా.. వెలిగొండ టన్నెళ్ల నుంచి 10.5 టీఎంసీల కృష్ణా జలాలను నల్లమల సాగర్‌కు విడుదల చేస్తారని చెప్పారు. వెలుగొండ నిర్వాసితులకు మూడో విడతలో భాగంగా 2,027 కుటుంబాలకు రూ.250 కోట్ల పరిహారాన్ని క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు అందజేశారు. అనంతరం మంత్రి నిమ్మల మీడియాతో మాట్లాడారు. వెలిగొండ అన్ని పనులు పూర్తి చేసి, నిర్వాసితులకు పరిహారం చెల్లించిన తర్వాతే ప్రాజెక్టును ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. పూర్తికాని వెలిగొండను పూర్తయినట్లు జగన్ జాతికి అంకితం చేయడం ప్రపంచంలోనే ఎనిమిదో వింత అని విమర్శించారు. నిర్వాసితులకు చెల్లించాల్సిన రూ.900 కోట్ల పరిహారంలో జగన్ ప్రభుత్వం పైసా కూడా చెల్లించలేదని ఆరోపించారు. నిర్వాసితులను మోసం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందని దుయ్యబట్టారు. ప్రాజెక్టు పనులతో పాటు నిర్వాసితుల సంక్షేమానికీ ప్రభుత్వం సమాన ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. మొత్తం 7 నిర్వాసిత కాలనీల్లో 4 కాలనీల్లో 100 శాతం మౌలిక వసతులు పూర్తయ్యాయని, మిగిలిన 3 కాలనీల్లో పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని చెప్పారు. కరువు, ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు వెలిగొండ వరమని, 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 23 లక్షల మందికి తాగునీరు అందుతుందని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. 3దశాబ్దాల కల నెరవేరుతున్నందుకు నిర్వాసితులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ చర్యల్ని వారు స్వాగతించారు.

## ఏపీ, తెలంగాణకు భారీ వర్షసూచన..!!

బంగాళాఖాతంలో సగటు సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉంది. ఎత్తుకు వెళ్ళే కొద్దీ నైరుతి దిశగా వంగి ఉంది. దీని ప్రభావంతో రాబోయే 24 గంటల్లో అదే ప్రాంతంలో అల్పపీడన ప్రాంతం ఏర్పడే అవకాశం ఉంది. పశ్చిమ మధ్య, దానిని ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతం, ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ – దక్షిణ ఒడిశా తీరాల మీదుగా సగటు సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న ఉపరితల ఆవర్తనం, పైన పేర్కొన్న ఆవర్తనంతో విలీనమైంది. వీటి ఫలితంగా ఏపీలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలను వాతావరణశాఖ జారీ చేసింది. దీని ప్రకారం ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలో రాబోయే మూడ్రోజుల పాటు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిచే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 40 -50 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది. రాయలసీమలో ఈరోజు రేపు, ఎల్లుండి తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 40 -50 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది.

**తెలంగాణకు రెయిన్ అలర్ట్...** రుతుపవన ద్రోణి ఈరోజు సగటు సముద్ర మట్టం వద్ద అమృత్‌సర్, నజీబాబాద్, హర్దోయ్, ఈశాన్య మధ్యప్రదేశ్, దాని పరిసర ప్రాంతాలపై ఉన్న అల్పపీడన కేంద్రం, జంషెడ్‌పూర్, దీఘాల మీదుగా ప్రయాణించి, అక్కడినుండి ఆగ్నేయ దిశగా ఈశాన్య బంగాళాఖాతం వరకు వ్యాపించి ఉంది. ఇది సగటు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉంది. సగటు సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో పశ్చిమ మధ్య, దానిని ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతం, అలాగే ఉత్తర ఆంధ్రప్రదేశ్ -- దక్షిణ ఒడిశా తీర ప్రాంతాలపై కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం, పశ్చిమ బెంగాల్- బంగ్లాదేశ్ తీరాలకు ఆనుకుని ఉన్న ఉత్తర బంగాళాఖాతంపై ఉన్న ఉపరితల ఆవర్తనంలో విలీనమైంది. దీని ప్రభావంతో తెలంగాణలో ఈరోజు కొన్ని జిల్లాలలో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. రేపు, ఎల్లుండి తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కొన్నిచోట్ల కురిసే అవకాశం ఉంది. ఈరోజు గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది. రేపు. ఎల్లుండి రాష్ట్రంలోని కొన్ని ఉత్తర జిల్లాలలో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులు మరియు గంటకు 30 నుండి 40 కి మీ వేగం కలిగిన ఈదురుగాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

## 50 గజాల్లో 7 అంతస్థుల భవన నిర్మాణం..

**పూర్తి కాకముందే ఇలా**

**హైదరాబాద్‌లో ఘోర ప్రమాదం జరిగింది. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని అంజయ్యనగర్‌లో నిర్మాణంలో ఉన్న ఓ ఐదంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. భవనం కూలి భారీ శబ్ధం రావడంతో భయపడిపోయిన స్థానిక జనాలంతా అక్కడి నుంచి దూరంగా పరుగులు పెట్టారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.**



హైదరాబాద్‌లో ఘోర ప్రమాదం జరిగింది. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని అంజయ్యనగర్‌లో నిర్మాణంలో ఉన్న ఓ ఐదంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. భవనం కూలి భారీ శబ్ధం రావడంతో భయపడిపోయిన స్థానిక జనాలంతా అక్కడి నుంచి దూరంగా పరుగులు పెట్టారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఘోర ప్రమాదం జరిగింది. అంజయ్యనగర్‌లో నిర్మాణంలో ఉన్న ఓ భవనం కూలిపోవడంతో ఓ వ్యక్తి మరణించగా మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది గాయపడిన వ్యక్తిని హాస్పిటల్‌కు తరలించారు. వివరాల్లోకి వెళ్తే.. అంజయ్యనగర్‌లో నాలను అనుకుని అక్రమంగా తక్కువ స్థలంలో ఓ వ్యక్తి ఏడు అంతస్తులతో ఓ భవన నిర్మాణం చేపట్టారు. కేవలం 50 గజాల స్థలంలోనే దాదాపు ఏడు అంతస్థుల నిర్మాణం చేపట్టారు. దీంతో భవన నిర్మాణం పూర్తి కాకుండానే అది కుప్పకూలింది. శనివారం మధ్యాహ్నం సరిగ్గా ఒంటి సమయంలో నిర్మాణంలో ఉన్న ఆ భవనం ఒక్కసారిగా కూలిపోయింది. యజమాని అత్యా శకు పక్కనే ఉన్న నిర్మాణాలు సైతం పాక్షికంగా కూలిపోయాయి. నిర్మాణంలో ఉన్న భవనం కూలి పక్కనే వైట్ ఫీల్డ్ రోడ్డులో ఉన్న మరో అపార్ట్మెంట్ పై పడిపోయింది. దీంతో ఆ భవనం సైతం దెబ్బతిన్నది. భవనం కూలినప్పుడు వచ్చి భారీ శబ్ధం విని స్థానికి జనాలు భయంతో బయటకు పరుగులు తీశారు. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి కూడా మరణించిచగా.. రమణారెడ్డి అనే వ్యక్తి గాయపడినట్టు సమాచారం. ఇక ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద ఇంకా ఎవరైనా చిక్కుకున్నా రా? అని తెలుసుకునేందుకు వాటిని తొలగిస్తున్నారు. అయితే ఈ ప్రమాదంలో ఇంకెవరైనా గాయపడ్డారా లేదా అనేది శిథిలాలు పూర్తిగా తొలగించిన తర్వాతే తెలియాల్సి ఉంది.

# ఎస్సీ నిరుద్యోగులకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్..!!

**(మొదటిపేజి తరువాయి)** అవసరం లేదు. శిక్షణ, బోర్డింగ్, లాడ్జింగ్ సహా అన్ని ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుంది. ఇది పూర్తిగా ఉచిత కార్యక్రమం.

**శిక్షణ వివరాలు :** ఎంపికైన అభ్యర్థులకు మూడు నెలల పాటు ఇంటర్మీడియట్ స్థాయి స్పోకెన్ ఇంగ్లీష్ నైపుణ్యాలలో ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుంది. ఈ శిక్షణ పూర్తయిన తర్వాత, వారిని స్క్రూటినైజ్ చేసి ఇజ్రాయిల్‌కు పంపించడం జరుగుతుంది. ప్రస్తుతం దీనికి నిర్దిష్టమైన చివరి తేదీ అంటూ ఏమీ లేదు. ఇది ఒక నిరంతర ప్రక్రియ అని, ఒక బ్యాచ్ పూర్తయిన తర్వాత మరొక బ్యాచ్‌కు శిక్షణ ఇవ్వబడుతుందని వెంకటేశ్వరరావు వివరించారు. శిక్షణ కేంద్రాలు ప్రస్తుతం శ్రీకాకుళం, విశాఖపట్నం, చిత్తూరు జిల్లాల్లో అందుబాటులో ఉన్నాయి. విజయనగరం, పార్వతీపురం జిల్లాల అభ్యర్థులు శ్రీకాకుళం లేదా విశాఖపట్నం కేంద్రాలను ఉపయోగించుకోవచ్చు.

**ఇతర నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు:** ఇజ్రాయిల్ ఉద్యోగాలతో పాటు, ఎస్సీ యువత కోసం ఇతర నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను కూడా ఎస్సీ కార్పొరేషన్ అమలు చేస్తోంది. పదో తరగతి పాస్ లేదా ఫెయిల్, ఇంటర్మీడియట్ పాస్ లేదా ఫెయిల్, డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ అయిన 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు మూడు నెలల ప్రాక్టికల్ శిక్షణతో కూడిన నేషనల్ లెవెల్ గుర్తింపు పొందిన సర్టిఫికెట్ కోర్సులను అందిస్తున్నారు. ఈ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ప్లేస్‌మెంట్ అవకాశాలను కూడా కల్పిస్తారు. అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్ మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎూా మీఎీజు), ప్రైమ్ మినిస్టర్స్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (ూఎీజుఎూ), ప్రధానమంత్రి ముద్రా యోజన, కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డు, కోయిర్ బోర్డు, నమో డ్రోన్ దీదీ వంటి కేంద్ర ప్రభుత్వం మద్దతుగల వివిధ పథకాల ద్వారా కూడా ఎస్సీ యువతకు ఆర్థిక స్వావలంబన కల్పించడానికి కృషి చేస్తున్నారు.

**సహాయం, సంప్రదింపులు:** దరఖాస్తు ప్రక్రియ లేదా శిక్షణకు సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే, ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశారు. అభ్యర్థులు 8008892182 లేదా 9652600967 నంబర్లలో సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు. షెడ్యూల్ కులాల నిరుద్యోగ యువతకు ఆర్థిక స్వావలంబన కల్పించి, వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరచడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఈ శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతం చేసి, యువత తమ కాళ్లపై నిలబడాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తోంది.

## సంపాదకీయం

### ఆర్కెస్ట్రా చూస్తుండగా దూసుకువచ్చిన మృత్యు శకటం..!!

**ఐదుగురు స్పాట్ డెడ్!**

**బీహార్‌లోని బెట్టియా జిల్లాలో శుక్రవారం (ఆగస్టు 21) అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. లౌరియా పోలీస్ స్టేషన్ పరిధిలోని పరావ్ టోలా బంకట్వా గ్రామం**



**సమీపంలో జరిగిన ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. బెట్టియా–లౌరియా ప్రధాన రహదారిపై రోడ్డు పక్కన నిర్వహిస్తున్న ఆర్కెస్ట్రా కార్యక్రమంలోకి అదుపుతప్పిన బస్సు దూసుకెళ్లడంతో ఈ విషాదం చోటుచేసుకుంది.**

బీహార్‌లోని బెట్టియా జిల్లాలో శుక్రవారం (ఆగస్టు 21) అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. లౌరియా పోలీస్ స్టేషన్ పరిధిలోని పరావ్ టోలా బంకట్వా గ్రామం సమీపంలో జరిగిన ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. బెట్టియా–లౌరియా ప్రధాన రహదారిపై రోడ్డు పక్కన నిర్వహిస్తున్న ఆర్కెస్ట్రా కార్యక్రమంలోకి అదుపుతప్పిన బస్సు దూసుకెళ్లడంతో ఈ విషాదం చోటుచేసుకుంది. పిల్లల 'ఛతియార్' కార్యక్రమం సందర్భంగా రోడ్డు పక్కన ఆర్కెస్ట్రా ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని చూసేందుకు పెద్ద సంఖ్యలో జనం అక్కడ గుమిగూడారు. అదే సమయంలో లౌరియా నుంచి బెట్టియా వైపు వెళ్తున్న ఓ బస్సు అతివేగంగా వస్తుంది. ఎదురుగా గ్యాస్ సిలిండర్లతో వస్తున్న ట్రక్కును తప్పించుకునే ప్రయత్నంలో అదుపు తప్పింది. డ్రైవర్ బస్సును నియంత్రించలేకపోవడంతో అది నేరుగా ఆర్కెస్ట్రా కార్యక్రమం వద్ద ఉన్న జనసమూహంలోకి దూసుకెళ్లింది. బస్సు ఢీకొనడంతో పలువురు తీవ్రంగా గాయపడగా, ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులను సంజయ్ మహతో, భోలా దుబే, బహదూర్ మహతో, దేవేంద్ర దుబే, చంగూర్ రామ్‌గా గుర్తించారు. మృతుల్లో ఛతియార్ వేడుకకు హాజరైన చిన్నారి తండ్రి దేవేంద్ర దుబే కూడా ఉండటం కుటుంబ సభ్యులను తీవ్ర విషాదంలోకి నెట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే సంఘటనా స్థలంలో తీవ్ర గందరగోళం నెలకొంది. స్థానికులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. ప్రస్తుతం ఐదుగురు గాయపడిన వారికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై దర్యాప్తు చేస్తున్నారు. బస్సు వేగం, డ్రైవర్ నియంత్రణ కోల్పోవడానికి గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. ఈ ఘటనతో మృతుల కుటుంబాల్లో విషాదం నెలకొనగా, స్థానికుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.

### జాబ్ క్యాలెండర్‌తో యువతకు అండగా ప్రభుత్వం

**: మంత్రి పార్థసారథి**

**గత ప్రభుత్వంలో నిర్వహించిన ఏపీపీఎస్సీ అక్రమాల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే.. కూటమి ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహించిన మెగా డీఎస్సీపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ వైసీపీ నేతలపై మంత్రి పార్థసారథి నిప్పులు చెరిగారు.**



**అమరావతి :** యువత భవిష్యత్తు, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కె. పార్థసారథి స్పష్టం చేశారు. ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తూ యువతకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర పరిపాలనలో ఏపీపీఎస్సీ ద్వారా ఎంపికయ్యే అధికారుల పాత్ర అత్యంత కీలకమని ఆయన వివరించారు. శనివారం రాజధాని అమరావతిలో మంత్రి పార్థసారథి విలేకర్లతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీపై వైసీపీ చేస్తున్న విమర్శలను తిప్పికొట్టారు. గత ప్రభుత్వంలో నిర్వహించిన ఏపీపీఎస్సీ అక్రమాల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే.. కూటమి ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహించిన మెగా డీఎస్సీపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ వైసీపీ నేతలపై ఆయన నిప్పులు చెరిగారు. గొడ్డలి పోటుకి, గుండె పోటుకి ఎంత తేడా ఉందో.. గత వైసీపీ ఏపీపీఎస్సీకి, నేటి కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీకి అంత తేడా ఉందంటూ ఆ పార్టీ నేతలకు చురకలంటించారు. గొడ్డలి పార్టీ తలకిందులుగా తపస్సు చేసినా మెగా డీఎస్సీలో ఒక్క అక్రమాన్ని కూడా రుజువు చేయలేదని పేర్కొన్నారు. ఏపీపీఎస్సీలో జరిగిన అవకతవకలను హైకోర్టు ఎత్తి చూపినా.. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి దున్నపోతు మీద వాన పడిన చందంగా మాట్లాడుతున్నారని వ్యంగ్యంగా అన్నారు. మెగా డీఎస్సీపై వందల కొద్దీ కేసులు వేసిన గొడ్డలి పార్టీ.. కోర్టుకు ఒక్క ఆధారాన్ని కూడా సమర్పించలేకపోయిందని అన్నారు. గొడ్డలి పార్టీ వేస్తున్న కేసుల వెనుక కుట్ర కోణం దాగుందని సాక్షాత్తూ హైకోర్టే మొట్టికాయలు వేసిందని చెప్పారు. సాధారణంగా ప్రభుత్వ పరీక్షల జవాబు పత్రాలను పటిష్ట బందోబస్తు నడుమ స్ట్రాంగ్ రూములలో భద్రపరుస్తారని వివరించారు. కానీ వైసీపీ హయాంలో ఏపీపీఎస్సీ పరీక్షల జవాబుపత్రాలను ఎటువంటి భద్రత లేకుండా ఓ ప్రైవేట్ రిసార్ట్‌లో ఉంచారని విమర్శించారు. అర్హత లేని వ్యక్తులతో ఆ పరీక్షల జవాబుపత్రాలను దిద్దించారని ఆరోపించారు. వైసీపీ పాలనలో గ్రూప్-1 పరీక్ష ప్రక్రియ మొత్తాన్ని ఏపీపీఎస్సీ చైర్మన్ గానీ, కమిటీ గానీ ఆమోదించకుండానే నిర్వహించారని చెప్పారు. రూల్ 17, క్లాజ్ 19 ప్రకారం ఏపీపీఎస్సీ చేపట్టే ఏ ప్రక్రియకైనా కమిషన్ చైర్మన్ ఆమోదం తప్పనిసరి అని ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి గుర్తు చేశారు. అనాదిగా వస్తున్న నిబంధనలను తుంగలో తొక్కి డిజిటల్ మూల్యాంకనం ఎందుకు చేయించారో సమాధానం చెప్పాలని గొడ్డలి పార్టీ అధినేత వైఎస్ జగన్‌కు మంత్రి పార్థసారథి డిమాండ్ చేశారు. ప్రజలు అమాయకులు, ఏది చెప్పినా నమ్ముతారనే భ్రమలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి బతుకుతున్నారని అన్నారు. ఏపీపీఎస్సీ అక్రమాలపై సమగ్ర విచారణకు స్వయంగా హైకోర్టే ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను నియమించిందని మంత్రి పార్థసారథి తెలిపారు. డిజిటల్ కరెక్షన్ కోసం కనీస ప్రామాణిక నిబంధనావళిని (ూూా) కూడా రూపొందించ లేదని అన్నారు. ఏపీపీఎస్సీ నిబంధనలకు విరుద్ధంగా వైట్నర్‌తో జవాబుపత్రాలన్నింటినీ మార్చేశారని చెప్పారు. హైకోర్టు నియమించిన సిట్ సమర్పించిన నివేదికపై బహిరంగ చర్చకు సిద్ధమా? అంటూ గొడ్డలి పార్టీ నేతలకు మంత్రి పార్థసారథి బహిరంగ సవాల్ విసిరారు. బటన్ నొక్కుడు మాటున వైసీపీ సాగించిన అక్రమాలను గమనించాలని ప్రజలకు సూచించారు. ఉద్దేశపూర్వకంగా అక్రమాలకు పాల్పడకపోతే డూప్లికేట్ ఓఎంఆర్ షీట్లను ఎందుకు సృష్టించారు? అని వైసీపీ నేతలను మంత్రి పార్థసారథి నిలదీశారు.

## పుట్టపర్తి పరిశుభ్రత, మౌలిక వసతులపై

# ప్రత్యేక దృష్టి

**పుట్టపర్తి** : పుట్టపర్తి పట్టణాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజల మౌలిక సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రత్యేక దృష్టి సారించారని మాజీ





మంత్రి, టీడీపీ పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పుట్టపర్తి మున్సిపాలిటీలో ఆయన పర్యటించి టిడ్కో గృహ కాలనీలో నూతన బోరు వాహనాన్ని ప్రారంభించారు. కాలనీలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం కర్ణాటక నాగేపల్లి గ్రామంలో మృతి చెందిన రామలింగయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అదేవిధంగా టీడీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యకర్తలు, వారి కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పుట్టపర్తిని పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దే చర్యల్లో భాగంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సొంత నిధులతో రెండు ట్రాక్టర్లను ఏర్పాటు చేశారు. పట్టణంలోని చెత్తచెదారం తొలగింపు, పారిశుధ్య నిర్వహణతో పాటు వీధిలైట్లు, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. చిత్రావతి సుందరీకరణతో పాటు పుట్టపర్తిని మరింత సుందరంగా తీర్చిదిద్దే దిశగా ఎమ్మెల్యే పల్లె సింధూర సూచనల మేరకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలోని ముఖ్య నాయకులతో కలిసి పట్టణంలోని సమస్యలను అడిగి తెలుసుకున్న పల్లె రఘునాథ్ రెడ్డి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కార్యక్రమాల్లో టీడీపీ సీనియర్ నాయకులు గంగాధర్ నాయుడు, సామకోటి ఆదినారాయణ, రత్నప్ప చౌదరి, పీసీ గంగన్న, శ్రీరాములు, వెంకటరాముడు, కృష్ణ ప్రసాద్, ప్రసాద్, సురేష్, ఉమాపతి, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# దళితవాడల సమస్యలు పరిష్కరించాలి

**: 24న కలెక్టరేట్ వద్ద ధర్నా**

**పుట్టపర్తి** : దళితవాడల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి పైపల్లి గంగాధర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సాకే వెంకటేష్



తెలిపారు. సామాజిక శంఖారావం రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు సీఐటీయూ, కేవీపీఎస్, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలురైతు సంఘం తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాయలవారిపల్లి దళితవాడల్లో శనివారం సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల కోసం ప్రత్యేక స్మశాన వాటికలు ఏర్పాటు చేయడంతో పాటు ఉన్న స్మశాన వాటికలను చదును చేసి, నీటి వసతి, ప్రహరీ గోడలు, మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాయలవారిపల్లి స్మశాన వాటికకు సరైన రహదారి సౌకర్యం కూడా లేదన్నారు. దళితవాడల్లో లోవోల్టేజ్ సమస్యను పరిష్కరించి కొత్త డీపీ ఏర్పాటు చేయాలని, తాగునీటి సమస్యను తీర్చాలని కోరారు. భూమిలేని పేద దళితులకు సాగుభూములు పంపిణీ చేసి, సబ్సిడీ రుణాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు 24న కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో లక్ష్మీదేవి, జయమ్మ, అమర్, గంగాధర్, వెంకటేష్, నాగరాజు, నల్లు స్వామి, అశోక్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రాణ రక్షణే అగ్నిమాపక శాఖ ప్రథమ కర్తవ్యం

**అనంతపురం** : అత్యవసర సమయాల్లో ప్రజల ప్రాణాలను రక్షించడమే అగ్నిమాపక శాఖ ప్రథమ కర్తవ్యమని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా



ప్రభుత్వం శాఖను అన్ని విధాలా బలోపేతం చేస్తోందని రాష్ట్ర విపత్తు స్పందన అగ్నిమాపక శాఖ ఇన్‌చార్జి డీజీ, డైరెక్టర్ పి. వెంకటరమణ తెలిపారు. శనివారం అనంతపురం జిల్లా అగ్నిమాపక శాఖ ప్రధాన కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి జిల్లాలో అగ్నిమాపక శాఖ అందిస్తున్న సేవలు, వనరులు, సిబ్బంది, వాహనాలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొత్త ఫైర్‌స్టేషన్ల నిర్మాణం, ఆధునీకరణ, అధునాతన వాహనాల సమకూర్పు చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 17 నూతన అగ్నిమాపక కేంద్రాల భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా, ఇప్పటికే ఆరు భవనాల నిర్మాణం పూర్తయిందన్నారు. మరో 36 ఫైర్‌స్టేషన్ల ఆధునీకరణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. తొలి దశలో రూ.33 కోట్లతో 65 వాహనాలు, రెండో దశలో 58 వాహనాలను ప్రభుత్వం మంజూరు చేసిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మొత్తం రూ.252.86 కోట్లతో శాఖను బలోపేతం చేస్తున్నట్లు వివరించారు. అనంతపురం జిల్లాలో కళ్యాణదుర్గం ఫైర్‌స్టేషన్ భవన నిర్మాణానికి రూ.2.25 కోట్ల నిధులు మంజూరయ్యాయని, గుత్తిలో ఫైర్‌స్టేషన్ ఏర్పాటుకు 0.50 ఎకరాల స్థలం సమకూర్చినట్లు చెప్పారు. సింగనమల, రాప్తాడు, గుత్తి ప్రాంతాల్లో నూతన ఫైర్‌స్టేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అగ్నిమాపక శాఖలో 35 పోస్టుల భర్తీకి త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలు, విద్యార్థులు, రైతులు, ఉద్యోగులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో 49 అవగాహన కార్యక్రమాలు, 192 మాక్‌డ్రిల్స్ నిర్వహించినట్లు చెప్పారు. పాత వాహనాల స్థానంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వాహనాలను సమకూర్చామని, డయల్ 112తో ఫైర్, పోలీసు, అంబులెన్స్ సేవలను అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. సీఎస్ఆర్ నిధుల ద్వారా అగ్నిమాపక సిబ్బందికి అవసరమైన రక్షణ పరికరాలు, హోసులు, కాట్లు, పరుపులు తదితర సామగ్రి అందుతున్నట్లు పేర్కొన్నారు. అగ్నిమాపక చర్యల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందిని ప్రోత్సహిస్తూ పురస్కారాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాసరెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో జ్ఞానం,నైపుణ్యాల పెంపునకు ప్రత్యేక శిక్షణ

## అంగన్వాడి సెంటర్ పిల్లలకు విద్య నైపుణ్యాలను నేర్పించాలి-సిడిపిఓ రేవతి జోష్న

## ఐసిడిఎస్ సూపర్ వైజర్లు మహాదేవి, సుమిత్రమ్మ

**పెద్దకడబూరు ఆగస్టు 22 (పల్లెసాక్షి ):** విద్యార్థుల్లో విద్యా సామర్థ్యాలను పెంపొందించడంతో పాటు,వారిలో







సృజనాత్మకత,ఆలోచనా శక్తి,నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే జ్ఞానజ్యోతి కార్యక్రమం లక్ష్యమని ఎఫ్ ఎల్ ఎన్ ఇయర్ 3 ట్రైనింగ్ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ మహాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు.శనివారం పెద్దకడుబూరు గ్రామంలోని కస్తూరి బా గాంధీ.బాలికల విద్యాలయంలో జ్ఞానజ్యోతిపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం అనంతరం తిరిగి మళ్ళీ మూడు రోజులు ప్రారంభమయిందని ముఖ్య అతిథిగా హాజరైన సీడీపీఓ రేవతి జోష్ణ సమ్మిళిత విద్య అనే టాపిక్ లో భాగంగా పి. డబ్ల్యూ సి.అక్టోబర్ 2016 ప్రకారం 21 వైకల్యాలు కలిగిన పిల్లలను ముందుగానే గుర్తించి అందరి పిల్లలతో పాటు ప్రత్యేక శ్రద్ధ ప్రాథమిక పాఠశాలలో మరియు అంగన్వాడి కేంద్రంలో బోధించే విధానాలు శిక్షణ ఇవ్వడం జ్ఞానజ్యోతి కార్యక్రమ ఉద్దేశాలు,అమలు విధానం,విద్యార్థులకు అందించే ప్రయోజనాలు,శిక్షణ ద్వారా సాధించాల్సిన లక్ష్యాలపై అవగాహన కల్పించారు.శిక్షణలో భాగంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను గుర్తించడం,వారికి సులభమైన రీతిలో విద్యాబోధన అందించడం, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించడం వంటి అంశాలను వివరించారు. విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా,సమాజం పట్ల అవగాహన, ఆత్మవిశ్వాసం,సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని పెంపొందించుకునేలా ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని విద్యాపరంగా మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన కార్యాచరణపై శిక్షణ ఇచ్చారు.జ్ఞానజ్యోతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు,వారి భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని తెలిపారు.0–6 పిల్లలలో సమగ్ర అభివృద్ధికి తోడ్పడే కృత్యాలు కూడా పిల్లల ద్వారా చేయించాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ సుమిత్రమ్మ,డీఆర్పీలు,నాగరాజు, రాజేష్ బాబు,వీరేష్,వివిధ గ్రామాల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### విలేఖరి వెంకట శివుడు కుమార్తె లక్ష్మీ వివాహ వేడుకలో పాల్గొన్న

# జిల్లా సోషల్ మీడియా ప్రతినిధులు...

**కొత్తపల్లె (ఆగష్టు-22) పల్లెసాక్షి :** కొత్తపల్లె మండలంలోని, శివపురం గ్రామంలో విలేఖరి వి.వెంకట శివుడు, వి.లక్ష్మీదేవి ల కుమార్తె లక్ష్మి, జి.వెంకటేశ్వర్లు, జీ.ఆదిలక్ష్మి ల ప్రథమ




పుత్రుడు వెంకటయ్య ల వివాహ వేడుకలో జిల్లా సోషల్ మీడియా ప్రతినిధులు సయ్యద్.షర్ఫుద్దీన్ అలీ, భావన వినోద్ కుమార్, కలబండి మోషే, బి.స్వాములు, జి.ప్రవీణ్ కుమార్, కలబండి.అంకన్న, డక్క.శ్రీకాంత్, సోషల్ వర్కర్ నాగరాజు, రజక సంఘం జిల్లా నాయకుడు సి.ధర్మయ్య, మరియు మిట్టకందాల గ్రామస్థులు మోపూరి వెంకటేశ్వర్లు, గౌండ మద్దిలేటి, కురువ ప్రసాద్, స్వాములు, వడ్డే వెంకటేశ్వర్లు లు పాల్గొని, నూతన వధువరులకు శుభాకాంక్షలు తెలియచేసి, ఘనంగా ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు వెల్లటూరి లక్ష్మీదేవి, ఛాముండేశ్వరి, పెద్ద శివన్న, శివమ్మ, చిన్న శివన్న, సాలమ్మ, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు...

# వైఎస్సార్సీపీ కార్యకర్త కు నేను అండగా ఉంటా

**కాటసాని ఓబుల్ రెడ్డి**

**బనగానపల్లె ఆగస్టు 22 పల్లె సాక్షి** బనగానపల్లె మండలం చెరువుపల్లె గ్రామానికి చెందిన మైనారిటీ వైఎస్సార్సీపీ కార్యకర్త రఫీ కుమారుడు అఫ్రోజ్ బైక్ ప్రమాదానికి గురి అయి



చికిత్సపొంది డిశ్చార్జి కావడం,అలాగే ఇటీవలే ఇదే గ్రామానికి చెందిన పెద్ద అబ్బాస్ కుమారుడు ట్రాక్టర్ ప్రమాదం లో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి

# జోరుగా ఇంటింటికి తెలుగుదేశం

**బెల్లంకొండ ఆగస్టు 22,పల్లె సాక్షి** మండలంలోని వన్నాయపాలెం గ్రామంలో శనివారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ యువ



నాయకులు ఎన్.గోపి ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు,సాధించిన విజయాలను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసమే పనిచేస్తుందని రాబోయే రోజుల్లో మన మండలంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సారధ్యంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.గ్రామంలోని చిన్న చితక సమస్యలను ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు వివరించారని,వాటిని దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార మార్గం చూపుతానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## దళిత కాలనీల సమస్యలు

# పరిష్కరించాలి

**24న కలెక్టరేట్ల ముట్టడిని విజయవంతం చేయండి**

**కొత్తచెరువు** : దళిత కాలనీల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న నిర్వహించనున్న కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పిలుపునిచ్చారు. శనివారం కొత్తచెరువు మండలంలోని మరకుంటపల్లి, తలమర్ల గ్రామాల్లోని దళిత కాలనీలను నాయకులు సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు అంకె ముత్యాలు మాట్లాడుతూ.. తలమర్ల దళిత కాలనీలో స్మశానవాటిక ఉన్నప్పటికీ కనీస మౌలిక సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. స్మశానవాటికకు నీటి సదుపాయం లేకపోవడంతో అంత్యక్రియల సమయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అక్కడికి వెళ్లేందుకు సరైన రహదారి లేక వృద్ధులు, మహిళలు, గ్రామస్తులు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి స్మశానవాటికకు నీటి సదుపాయంతో పాటు పక్కా రహదారి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దళిత కాలనీల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. సంబంధిత అధికారులు వెంటనే సమస్యలను పరిశీలించి పరిష్కరించకపోతే ప్రజలను సమీకరించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, సూరి, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**బనగానపల్లె ఆగస్టు 22 పల్లె సాక్షి** బనగానపల్లె పట్టణంలో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర స్వచాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి. మన ఇంటి తోపాటు మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి. బనగానపల్లె పట్టణంలోని జియం టాకీస్ సమీపంలో ప్రభుత్వ అధికారులతో, ప్రజలతో కలిసి నిర్వహించిన "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.








బనగానపల్లె పట్టణంలోని జీయం టాకీస్ సమీపంలో జేసిబి తో స్వయంగా కాలువలు శుభ్రం చేసి చెత్తాచెదారం శుభ్రం చేసిన మంత్రి బి.సి జనార్దన్ రెడ్డి అనంతరం "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" పై విద్యార్థులు ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచన మేరకు ప్రజలను భాగస్వామ్యం చేస్తూ నెలలో ప్రతి మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.విద్యార్థులు ప్రతిరోజు తల్లిదండ్రులకు చెప్పి చెత్తబుట్టలో చెత్త చెత్తను వేయాలని మంత్రి విద్యార్థులను కోరారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ హరిత ఆంధ్ర ప్రదేశ్ సంపన్న ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా మనమంతా మన గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని ప్రతి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దాలననే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు.అలాగే ప్లాస్టిక్ రహిత బనగానపల్లె ను తీర్చి దిద్దడమే తన లక్ష్యమని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

టుడే పల్లె సాక్షి

ఆదివారం 23 ఆగస్టు, 2026

APTEL 2022 / 16169

టుడే పల్లె సాక్షి

కర్నూలు

నంద్యాల

# విద్యార్థులు ఇష్టపడి చదివితే...
# చదువు కష్టం అనిపించదు..!

**2025-26 విద్యా సంవత్సరం 10 ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఎ.వెంకటరెడ్డి**

**కీ.,శే., స్వాతంత్య్ర సమరయోధులు ఎ. వెంకట రెడ్డి 116 వ జయంతి సందర్భంగా బహుమతులు**

**పెద్దకడబూరు ఆగష్టు 22 (పల్లెసాక్షి ) :** పెద్దకడబూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల వ్యవస్థాపకులలో







ఒకరైన స్వాతంత్ర సమరయోధులు శ్రీయుతులు ఎ.వెంకట్ రెడ్డి 116 వ జయంతిని పురస్కరించుకొని వారి మనవడు ఎ.వెంకటరెడ్డి శనివారం గత సంవత్సర పదవ తరగతి ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు నగదు బహుమతులును జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమా రాజేశ్వరి ఆధ్వర్యంలో అందచేయడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమా రాజేశ్వరమ్మ మాట్లాడుతూ " వెంకట రెడ్డి వారి తాత వెంకటరెడ్డి చూపిన మంచి దారిలో మా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు నగదు బహుమతి తో పాటు ప్రశంసా పత్రాలు అందజేయడం చాలా అభినందనీయమని అలాగే ఆదర్శనీయమని పాఠశాలకు ఇలాంటి దాతలు విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందించడం వల్ల భవిష్యత్తులో విద్యార్థులు మరింత మెరుగైన ఫలితాలు సాధించడానికి ఉపయోగపడతాయని మా పాఠశాల తరపున అభినందనలు అలాగే కృతజ్ఞతలు"అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు నగదు ప్రోత్సాహం ఇవ్వడానికి ప్రధాన కారణం మా తాత వెంకటరెడ్డి స్వాతంత్ర పోరాటంలో పాల్గొని ఈ పాఠశాల వ్యవస్థాపనకు తీవ్ర కృషి చేశారని ఆయన చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని 2025-26 విద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యధిక మార్కులు



సాధించిన 5 గురు విద్యార్థులకు మొదటి బహుమతి ఎస్.ఖాదర్ బాషా కు 5016 రూపాయలు,రెండవ బహుమతి ఎస్. నరసింహనాయుడు అనే విద్యార్థికి 526 మార్కులు రావటంతో 3016 రూపాయలు,మూడువ బహుమతి మంచోది మనోజ్ కు 2016 రూపాయలు వి.శ్రీలక్ష్మి అనే విద్యార్థి కి 506 మార్కులు మూడువ బహుమతి 1016 రూపాయలు,విద్యార్థులకు మరింత ప్రోత్సాహం అందించాలని ఉద్దేశంతో ఈ నగదు బహుమతులు ఇవ్వడం జరిగిందని విద్య ఒక్కటే సమాజ మార్పు తీసుకుని వచ్చే బలమైన ఆయుధమని కాబట్టి నేటి విద్యార్థులు తమ జీవితాలను విద్య ద్వారా సుసంపన్నం చేసుకోవాలని,చదవాలని ఉత్సాహం ఉంటే చదువు కష్టమనిపించదని అందులో సంతోషం అనిపిస్తుందని కాబట్టి విద్యార్థులు చదువును ఇష్టపడాలని మరియు నేటి రోజుల్లో సామాజిక మాధ్యమాలకు తగు దూరంగా ఉంటూ విద్యపై మాత్రమే ఏకాగ్రత పెట్టాలని అలాగే నేటి యువత ముందుగానే లక్ష్యాలు నిర్దేశించుకుని ఆ లక్ష్యాలను చేరుకునేటట్లు నిరంత కృషి చేయాలని అలాగే సైబర్ దాడుల నుంచి కాపాడుకునే చైతన్యం విద్యార్థులకు కలిగి ఉండాలని" తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ గణిత ఉపాధ్యాయులు శ్రీనివాసులు,గత సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో గణితంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పులికనుమలో పసుపు
# ప్రభంజనం...

**మంత్రాలయం టీడీపీ ఇంచార్జి సమక్షంలో**

**వైసీపీకి చెందిన 30 కుటుంబాలు టీడీపీలోకి..**

**టీడీపీ మాజీ అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న**

**టీడీపీ గ్రామ అధ్యక్షులు సత్యన్న,**

**పెద్దకడబూరు ఆగష్టు 22 (పల్లెసాక్షి ):** పెద్దకడుబూరు మండలం పులికనుమ గ్రామంలో టీడీపీకి భారీ జోష్ నెలకొంది వైసీపీకి చెందిన 30 కుటుంబాలు మంత్రాలయం టీడీపీ ఇంచార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి సమక్షంలో శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ



సందర్భంగా రాఘవేంద్ర రెడ్డి నూతనంగా పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా టీడీపీలోకి ఆహ్వానించారు.టీడీపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలే మన లక్ష్యం అని సూచించారు.టీడీపీలో చేరిన వారిలో బొంపల్లిహుసేని,యబ్బుటంనర్సిరెడ్డి,నరసింహ,రాముడు,కొండగని కంబయ్య, కొండగని హనుమంతు,కొండగని తిమ్మప్ప,కొండగని తిరుమల,మస్కి ఈరన్న, వీరేష్, గురవయ్య,పెద్దతుంబలం సంజీవయ్య, వెంకన్న గౌడ్,హరిజన తిమ్మప్ప, తదితరులు చేరారు.ఈ సందర్భంగా ఇంచార్జి యన్. రాఘవేంద్ర రెడ్డి తెలియజేస్తూ కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రజలు సంక్షేమం అభివృద్ధి పథకాలను నేరుగా ఇంటి వద్దకే చేరుతున్నాయని కాబట్టి రాబోయే స్థానిక ఎన్నికల్లో మాన కూటమి ప్రభుత్వం నిలబడిన పత్తి కాండేట్ ను తప్పనిసరిగా విజయం దిశగా తీసుకెళ్లాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న,గ్రామ అధ్యక్షులు సత్యన్న ఓబులేష్ గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కకు క్యాన్సర్ గడ్డల తొలగింపు

**బెల్లంకొండ ఆగస్టు 22,పల్లె సాక్షి,** మండలంలోని మాచయపాలెం గ్రామంలో రొమ్ము క్యాన్సర్ తో బాధపడుతున్న వీధి కుక్కకు రాజుపాలెం పశువైద్యాధికారి డాక్టర్



కోటేశ్వరరావు శాస్త్ర చికిత్స,చేసి రెండు క్యాన్సర్ గడ్డలను తొలగించారు.గ్రామంలో క్యాన్సర్ గడ్డల బాధతో తిరుగుతున్న వీధి కుక్కను గమనించినా ఆయన చలించిపోయి గ్రామస్తుల సహకా రంతో... రాజుపాలెం గ్రామానికి తరలించారు. అనంతరం సుమారు 40 నిమిషాల పాటు శ్రమించి శాస్త్ర చికిత్స చేసి గడ్డలను తొలగించారు.వీధి కుక్కకు ఉచితంగా శాస్త్ర చికిత్స,చేసిన డాక్టర్ కోటేశ్వరావును మాచయపాలెం గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో అసిస్టెంట్లు గోపి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోసిగి 7వ వార్డులో...
# అధ్వాన్నంగా మారిన పారిశుద్ధ్యం

**పట్టించుకోని అధికారులు**

**కోసిగి టుడే (పల్లె సాక్షి) ఆగస్టు 22 :** మండల కేంద్రంలోని 7వ వార్డు పాతప్ప కట్ట సమీపంలో పారిశుధ్యం పూర్తిగా క్షీణించింది.దారికి అడ్డంగా చెత్త: కాలనీవాసులు, పాదచారులు నడిచే ప్రధాన దారిలోనే పెద్ద ఎత్తున



చెత్తాచెదారం పేరుకు పోయింది. రోడ్లపై మురుగునీరు: కాలువలు పూడిపోవడంతో మురికినీరు రోడ్డుపైనే ప్రవహిస్తూ చెరువును తలపిస్తోంది. స్వైరవిహారం చేస్తున్న దోమలు: నిల్వ ఉన్న మురుగు వల్ల దోమలు, ఈగలు విపరీతంగా పెరిగిపోయి తీవ్ర దుర్వాసన వస్తోంది. అంటువ్యాధుల భయం: కాలుష్య వాతావరణం వల్ల కాలనీలో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.వివక్షపై ఆగ్రహం: పంచాయతీ సిబ్బంది కేవలం మెయిన్ బజార్లను మాత్రమే శుభ్రం చేస్తూ, లోపలి వీధులను నిర్లక్ష్యం చేస్తున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి, తక్షణమే చెత్తను తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని స్థానికులు చేస్తున్నారు...

## వర్షాలు సకాలంలో కురవాలి

**శ్రీ పైరయ్య ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు**

**ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ అర్చకులు రామకృష్ణ స్వామి**

**పెద్దకడబూరు ఆగష్టు 22 (పల్లెసాక్షి ):** పెద్దకడబూరు మండలం బసలదొడ్డి గ్రామంలో వెలసిన శ్రీ వ్యాసరాయ ప్రతిష్టత శ్రీ పైరయ్య ఆంజనేయ స్వామి దేవస్థానం నందు



శనివారం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు రామకృష్ణ స్వామి వారిచే స్వామివారికి పుష్పాలంకరణ సేవ చేసి వర్షాలు సకాలంలో కురవాలని పంటలు మరియు ఆయురారోగ్యాలతో బాగుండాలని స్వామివారిని ప్రత్యేక పూజల ద్వారా కోరుకోవడం జరిగిందని వారు తెలిపారు.అలాగే స్వామివారు అస్తము దగ్గర పుష్పం ఇవ్వడం జరిగిందని మరియు అన్న ప్రసాద వితరణ కూడా ప్రత్యేకంగా చేయడం జరిగిందని ఆల అర్చకులు రామకృష్ణ స్వామి,కమిటీ పెద్దలు గ్రామ పెద్దలు తదితరులు తెలియజేశారు.

## ఆలయానికి విరాళాలు అందజేత...!!

**రూ,1,00,116 చెక్కును ఆలయ అర్చకులకు అందజేత**

**కౌతాళం, ఆగస్ట్,22,పల్లెసాక్షి** ప్రసిద్ధి పుణ్యక్షేత్రం మైన ఉరుకుంద గ్రామంలో వెలసిన శ్రీ,ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయానికి భక్తులు విరాళాలు అందజేశారు.కర్నూలు జిల్లా కోసిగి వాస్తవ్యులైన శ్రీ కె. శ్రీనివాసులు గారు మరియు శ్రీమతి కె.కావ్య గారు శ్రీ స్వామి వారి దేవాలయ అభివృద్ధి కొరకు రూ,1,00,116/- రూపాయలు చెక్కు రూపేణా విరాళంగా చెల్లించి ఉన్నారు. వారికి దేవస్థానం వారు శ్రీ స్వామివారి శేష వస్త్రములు,లడ్డు ప్రసాదములు అందించి ప్రత్యేక దర్శనం కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అర్చకులు జే శివపుత్ర స్వామి గారు మరియు దేవాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.



# జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం

**టీబీ డ్యాం నుంచి తుంగభద్ర దిగువ కాలువకు రోజుకు 570 క్యూసెక్కుల నీరు విడుదలకు, నవంబరు 30, వరకు నీరు వదలటకు తీర్మానం**

**పెద్దకడబూరు ఆగష్టు 22 (పల్లెసాక్షి ):** కర్నూలు జిల్లా కేంద్రంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నూర్ లా కమర్ ఆధ్వర్యంలో జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం జరిగింది. జిల్లాలో ప్రస్తుత సాగునీటి పరిస్థితి, తుంగభద్ర దిగువ కాలువకు నీటి విడుదల, తాగునీటి అవసరాలు, ప్రస్తుత ఖరీఫ్ పంటలను కాపా డటం తదితర అంశాలపై సమావే శంలో సమగ్రంగా చర్చించారు. శనివారం ఈ సమావేశానికి ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పి.టిప్పు సుల్తాన్, డిస్ట్రిబ్యూటర్స్ కమిటీ అధ్యక్షుడు ఎన్. రమాకాంత్ రెడ్డి,ఎన్.గోవర్ధన్ రెడ్డి,వి.ఎస్.ప్రసాద్,ధర్నా రెడ్డి,జిల్లా ఇంజనీర్ శైలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పి. టిప్పు సుల్తాన్, డిస్ట్రిబ్యూటర్స్ కమిటీ అధ్యక్షులు, నరవ రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ,టీబీ డ్యాం నుంచి తుంగభద్ర దిగువ కాలువకు సాగునీరు,తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రస్తుత పంటలను కాపాడేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.తుంగభద్ర దిగువ కాలువకు రోజుకు 570 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని తీర్మానం చేసి, ఇందుకు సంబంధించి ఇండెంట్ పంపినట్లు వారు వెల్లడించారు.ఈ నీరు మరో ఐదు రోజుల్లో దిగువ కాలువ ద్వారా కర్నూలు జిల్లా సరిహద్దుకు చేరుకునే అవకాశం ఉందని తెలిపారు.ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో నీటి వనరులను అత్యంత జాగ్రత్తగా





వినియోగించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ప్రజల తాగునీటి అవసరాలు,విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన నీటి నిల్వలు వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన నీటిని రిజర్వాయర్లలో నిల్వ ఉంచి, అందుబాటులో ఉన్న మిగిలిన నీటిని రైతుల పంటలకు అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన నీటి వాటా రాష్ట్ర రైతులకు సక్రమంగా అందేలా అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి,నీటిపారుదల మంత్రి ఆదేశాల మేరకు చర్యలుఎల్‌నినో ప్రభావంతో ఏర్పడుతున్న నీటి కొరత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతుల పంటలకు సాగునీరు అందించడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు నీటిపారుదల శాఖ మంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు అధికారులు చర్యలు చేపడుతున్నారని సమావేశంలో వివరించారు.ప్రస్తుతం సాగులో ఉన్న పంటలను కాపాడటంతో పాటు తాగునీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సమతుల్యంగా నీటి నిర్వహణ చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే గౌరు చరిత, ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి,జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి, సంబంధిత నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు,ఇతర అధికారులు పాల్గొన్నారు.జిల్లాలో సాగునీటి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, రైతులకు అవసరమైన సమయంలో నీరు అందేలా సమన్వయంతో ముందుకు సాగాలని సమావేశంలో నిర్ణయించారు.రైతుల పంటలను కాపాడటం, ప్రజలకు తాగునీరు అందించడం, నీటి వనరులను సమర్థంగా నిర్వహించడం లక్ష్యంగా జిల్లా యంత్రాంగం,ప్రాజెక్ట్ కమిటీలు మరియు నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో చర్యలు కొనసాగించాలని వారు కోరారు.

EDITED&PUBLISHED AND OWNED BY EDITOR:V.LINGAMURTHY. PUBLISHED AT DOOR NO:4/83,BC COLONY, KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, PINCODE:518360.MURTHY OFFSET PRINTERS D.NO:4/83,KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, CONTACT NO:9000367833.RNI,APTEL/2022/82037 E-MAIL ID:pallesakshi2022@gmail.com